# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 127 ప్రకాశం, శుక్రవారం 06- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349





**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....**మార్కాపురం రూరల్ ఎస్ ఐ గా ఉన్నం వేమన నియమితులయ్యారు. ఈయన గతంలో పొదిలి ఎస్ ఐ గా పని చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఎస్ ఐ గా పనిచేస్తున్న అంకమ్మ రావు ను జిల్లా ఎస్ పి కార్యాలయానికి రిపోర్ట్ చేశారు.....

## శనగ పంట పరిశీలన



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** మండలం లోని కోవూరు రైతుల అభ్యర్థన మేరకు గ్రామంలో సాగు చేస్తున్న శనగ పంటను మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం శుక్లవారశీ సందర్శించి రైతులకు సూచనలను చేసారు. ప్రస్తుతం కాయ ఏర్పడే దశలో ఉన్న శనగ పైరులో ఎండు తెగులు ఉన్నట్లు గుర్తించారు. నివారణకు ఎకరాకు 5 కెజీల ట్రైకోడెర్మ విరిడి జీవ శిలీంద్ర నాసని లేదా 1 కెజి కాపర్ ఆక్సీ క్లోరైడ్ ను గాని నీటి లో కలిపి ఎండు తెగులు ఆశించిన ప్రాంతం లో నెల తడిచే విధంగా చల్లుకోవాలి. ఇలా చేయడం వల్ల మిగతా మొక్కలకు తెగులు సోకకుండా నివారించవచ్చునీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఇ ఓ అభిషిక్త్, గ్రామ నాయకులు రమణయ్య రైతులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ కు ఎంపీ మాగుంట అతిధ్యము



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఢిల్లీలోని తన నివాసంలో ఆతిథ్యం ఇచ్చారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి నివాసానికి చేరుకున్న నారా లోకేష్ కు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తోపాటు యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు మారిటైమ్ బోర్డు చైర్మన్ శ్రీ దామచర్ల సత్యనారాయణ,సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయకుమార్ కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కొత్తూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తముల అశోక్ రెడ్డి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ డాక్టర్ కడియాల లలిత సాగర్ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరక్షన్ బాబు లు పాల్గొన్నారు.







**క్రైమ్ కౌంటర్ న్యూస్....**గౌశ్రీశ్రీ గ్రేటర్ రాయలసీమ పరిధిలో ఉన్న ఎంపీలకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, నియోజకవర్గ, పార్లమెంట్ సమన్వయకర్తలకు, మేయర్ లకు, జడ్పీ చైర్మన్లకు, పార్లమెంట్ పరిశీలకులకు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులకు (పార్లమెంటు) నమస్కారం ,

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,రాయలసీమ ఎత్తిపోతల పథకం పై చంద్రబాబు నాయుడు మరియు రేవంత్ రెడ్డి ఇద్దరు కలిసి కుమ్మకై రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపి రాయలసీమ రైతులకు, ప్రజలకు సాగు, త్రాగు నీరు రాకుండా రాయలసీమకు చేస్తున్న అన్యాయానికి వ్యతిరేకంగా మరియు రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధన కొరకు ఫిబ్రవరి 5వ తేదీన (గురువారం) ఉదయం 10:00 గం. లకు నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం లోని పోతిరెడ్డి పాడు గ్రామం వద్ద భారీ బహిరంగ సభ" ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో రాయలసీమ జిల్లాలకు సంబంధించిన నంద్యాల, కర్నూలు, కడప, శ్రీ సత్య సాయి, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, చిత్తూరు జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ, పార్లమెంట్ సమన్వయకర్తలు మరియు ముఖ్య నాయకులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. కాటసాని రాంభూపాల్ రెడ్డి (నంద్యాల వై.సి.పి జిల్లా అధ్యక్షులు) ఎస్.వి.మోహన్ రెడ్డి (కర్నూలు వై.సి.పి జిల్లా అధ్యక్షులు).

## గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి) షెడ్యూల్..

**క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా.....**

గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి) షెడ్యూల్..

రేపు తేది 06.02.2026న (శుక్రవారం) విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌ! శ్రీ గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి) మార్కాపురం జిల్లా పర్యటన వివరాలు.

ఉదయం 09:00 గంటలకు కొమరోలు మండలం, చింతలపల్లి పంచాయతీలో నూతనంగా నిర్మించిన 33/11ఖ౧ విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం. గిద్దలూరు నియోజకవర్గం.

ఉదయం 10:00 గంటలకు గిద్దలూరు పట్టణంలో (ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో) నూతనంగా ఏర్పాటు చేసినా×=ా హాస్పిటల్ ప్రారంభోత్సవం. -గిద్దలూరు నియోజకవర్గం.

ఉదయం 10:30 గంటలకు గిద్దలూరు పట్టణంలోని విద్యుత్ కార్యాలయం సందర్శన. -గిద్దలూరు నియోజకవర్గం.

ఉదయం 11:00 గంటలకు రాచర్ల మండలం, అనంపల్లె నుండి గౌతవరం వరకు రూ. 73 లక్షలతో నిర్మించనున్న జజ రోడ్డు శంకుస్థాపన. -గిద్దలూరు నియోజకవర్గం.

ఉదయం 11:30 గంటలకు కంభం మండలం,తురుమెళ్ల గ్రామంలో రూ. 50 లక్షలతో నిర్మించిన పలు జజ రోడ్ల ప్రారంభోత్సవం. -గిద్దలూరు నియోజకవర్గం.

ఉదయం 11:45 గంటలకు కంభం మండలం,నర్సిరెడ్డి పల్లె గ్రామానికి రూ. 1 కోటి వ్యయంతో నిర్మించనున్న దీ రోడ్డు శంకుస్థాపన. -గిద్దలూరు నియోజకవర్గం.

మధ్యాహ్నం 12:30 గంటలకు కంభం మండలం, ా.కోట గ్రామంలో రూ. 5 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన రోడ్డు ప్రారంభోత్సవం. -గిద్దలూరు నియోజకవర్గం.




సాయంత్రం 03:00 గంటలకు ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని పాలుట్ల గిరిజనగూడెం పర్యటన. ఈ పర్యటనలో భాగంగా ప్రతి ఇంటికీ అమర్చిన 0.3 కిలోవాట్ ఉత్పత్తి చేసే సోలార్ ప్యానెల్స్ (మొత్తం ప్రాజెక్ట్ వ్యయం దాదాపు రూ. 4.05 కోట్లు) మరియు దాదాపు రూ. 2.22 కోట్లు వ్యయంతో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు/ట్రాన్స్‌ఫార్మర్ల పనులను ప్రారంభిస్తారు. -యర్రగొండపాలెం నియోజకవర్గం.

## పాధి హామీ పధకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలి..




**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని, కొత్తగా ప్రవేశపెట్టిన విబిజి రాంజీ స్కింను తక్షణమే రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకానికి 40% రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, పని గ్యారంటీ హక్కును రద్దు చేస్తూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ఈరోజు వలేటివారిపాలెం ఎంపీడీఓ శంకర్ రావు కు గురువారం వినతి పత్రంను అందజేశారుఈ కార్యక్రమంలో సిపిఎం వలేటివారిపాలెం, ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరంకుశమైన చట్టాలను తెచ్చి పేద ప్రజలను ఇబ్బంది చేస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజి రాంజీ పేరుతో కొత్త స్కీంని ప్రవేశపెట్టి గ్రామీణ ప్రజలకు హాని కలిగిస్తుంది అన్నారు. ఈ పథకంలో కేంద్రం తనకి నచ్చిన రాష్ట్రాలకే నిధులు ఇచ్చుకునే విధంగా మార్పులు చేసింది. పని దినాల్లో కోత పెట్టింది. ఈ చట్టం అమల్లోకి వస్తే రాష్ట్రాలు అప్పులు పాలవుతాయి. కొత్త పథకం వల్ల దేశంలో సామాజిక న్యాయం దెబ్బతిని దళితులు పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ఇటీవల చేసిన కొన్ని సవరణలతో కూలీలకు పని కల్పించడం కష్టమై, ఉపాధి హామీ పథకం నిర్వీర్యం అవుతుంది. కూలీల అవసరాలకు వీలుగా కాకుండా, కేంద్ర ప్రభుత్వానికి తోచిన సమయంలో పనిచే విధంగా సవరణ పెట్టారని, దీనివలన పనిచేసే కూలీలకు పని దొరకటం కష్టంగా మారుతుంది. పేదలకు అన్యాయం జరిగే ఈ కొత్త స్కీమ్ ను రద్దు చేయాలని, పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీపీఎం వలేటివారిపాలెం మండల కార్యదర్శి మాదాల రమణయ్య,సీపీఎం నాయకులు సాధు చెన్నకేశవులు,జే. వెంకటేశ్వర్లు,జి. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అజిత్ పవర్ సంతాపసభ



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి**యన్.సి.పి పార్టీ జాతీయ నాయకురాలు షేక్ సిద్ధాంబీ ఆధ్వర్యంలో ఒంగోలులో యన్.సి.పి జాతీయ నాయకులు అజిత్ పవార్ సంతాన సభ గురువారం జరిగింది. దురదృష్టవశాత్తు అకాల మరణం చెందిన అజిత్ పవర్ మృతి చాలా దిగ్భ్రాంతికి గురి చేసిందని షేక్ సిద్ధాంబి అన్నారు. రాజకీయాలలో విలువలు కలిగిన నాయకులు చాలా అరుదుగా ఉంటారని అటువంటి వారిలో ఈయన ఒకరిని అన్నారు. సంతాప సభకు తరలివచ్చిన ప్రతి ఒక్కరూ ఆయన ఆత్మ శాంతి కలగాలని కోరుకుందామని అన్నారు. రాష్ట్ర రాజకీయాలలో జాతీయ రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొంది ఇతరులకు స్ఫూర్తిగా నిలిచిన దీటైన నాయకుడు అజిత్ పవార్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో యన్ . సి.పి నాయకులు షేక్ మున్నా పల్లెబోయినమధు యాదవ్. . జ్యోత్స్న. మద్దాలి శ్రీధర్ రమేష్ బాబు రాజ్యలక్ష్మి సునీత ఎస్.కె ఖదీర్ బి..సునీత జాన్ సైదా ఎస్కే సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణీకులకు సేవలనుఅందించాలి!

## ఆర్ఎం సత్యనారాయణ



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,** ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించాలని ఆర్ టీసీ ఆర్ ఎం సత్యనారాయణ అన్నారు. సింగరాయకొండ బస్టాండ్ పరిసర ప్రాంతాలను గురువారం రాత్రి ఆయన పరిశీలించారు. ప్రయాణికుల పట్ల సిబ్బందిమర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. బస్సులను ప్రయాణికులు ఎక్కేప్పుడు దిగే ప్పుడు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. బస్సులన్నీ బస్టాండ్ కి రావాలని ఆయన పేర్కొన్నారు. బస్సులసిబ్బంది సమయ పాలన పాటించాలని తెలియజేశారు. ఆయన వెంట ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## ఏపీలో గర్భిణీలకు ఇక నుంచి ఉచితంగానే పంపిణీ

**క్రైం కౌంటర్ న్యూస్ ఫిబ్రవరి 05 :** ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతున్న సంగతి తెలిసిందే. అదే సమయంలో గర్భిణీలు, బాలింతలకు కూడా కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా పలు సంక్షేమ పథకాలు అందిస్తోంది. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉండాలని.. పుట్టిన బిడ్డ క్షేమం కోసం.. గర్భం దాల్చినప్పటి నుంచి గర్భిణీలకు కావాల్సిన అన్ని రకాల అవసరాలను తీర్చుతోంది. అయితే సాధారణంగా గర్భం దాల్చిన తర్వాత మహిళలకు వచ్చే అనేక రకాల ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వం దృష్టిసారించి వాటిని నివారించే ప్రయత్నాలు చేస్తోంది.

ఇందులో భాగంగా రక్తహీనతతో బాధపడే గర్భిణీలకు కూటమి సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఫెర్రిక్ కార్బాక్సీ మాల్టోజ్ (ఎఫ్‌సీఎం) ఇంజెక్షన్‌ను ఫ్రీగా అందించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ తాజాగా స్పష్టం చేసింది. ఇప్పటివరకు ఈ ఫెర్రిక్ కార్బాక్సీ మాల్టోజ్ ఇంజెక్షన్‌ను కేవలం బాలింతలకు మాత్రమే అందిస్తోంది. ఈ నేపథ్యంలోనే దాన్ని గర్భిణీలకు కూడా అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

గర్భిణీలకు రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయి 10 గ్రాముల కంటే తక్కువగా ఉన్నప్పుడు మాత్రమే ఈ ఇంజెక్షన్ అందించనున్నట్లు ఏపీ ఆరోగ్య శాఖ ప్రకటించింది. ఒకటి లేదా రెండు ఇంజెక్షన్లతోనే గర్భిణీల రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయిలు పెరిగి వారికి ఉన్న రక్తహీనత సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అదే సమయంలో అవసరమైన గర్భిణీలకు ఉచిత రవాణా సౌకర్యం కూడా కల్పించనుంది. గతంలో ఉన్న తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను మళ్లీ అందుబాటులో తీసుకువచ్చినట్లు వెల్లడించింది.

మరోవైపు.. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బాలింతల కోసం 53,500 ఎఫ్‌సీఎం ఇంజెక్షన్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఇంజెక్షన్లను ఇప్పటికే ఆయా జిల్లాలకు కూడా పంపించింది. ప్రతి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)కి 80.. ఏరియా ఆస్పత్రులకు 175.. జిల్లా ఆసుపత్రులకు 400 చొప్పున ఈ ఎఫ్‌సీఎం ఇంజెక్షన్లను సరఫరా చేసింది.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ .....మార్కాపురం జిల్లా....**మార్కాపురం పట్టణం లో ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.గురువారం మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ ను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లోని మరుగు దొడ్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. బస్టాండ్ ఆవరణలో టాయి లెట్స్ శుభ్రంగా లేకపోవడంపై అసహైన వ్యక్తం చేశారు. ప్రయాణికు లకు ఎలాంటి అసౌక ర్యం లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఆర్టీసీ డిఎం లావణ్య కు సూచనలు చేశారు. సందర్భంగా ప్రయాణికులు ఆర్టీసీ బస్టాండ్ లో మరుగు దొడ్లకు 10 రూపాయ లు తీసుకుంటున్నార ని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకోసారి ఇలాంటి ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటా మని ఆర్.టి.సి అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, ఆర్.టి.సి డి.ఎం లావణ్య తదితరులు పాల్గొన్నారు....




**క్రైమ్ కౌంటర్ న్యూస్ .... ప్రకాశం జిల్లా....**ఈరోజు ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్. ఐ. ఓ. కొండపల్లి. ఆంజనేయులు ,ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జాతీయ విభిన్న ప్రతిభావంతుల హక్కుల సాధన ట్రస్ట్ చైర్మన్ వీ. సులోచన రాణి, నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా, జిల్లా అధ్యక్షులు ముల్లా. మదర్ వలి, సయ్యద్. సుభాని, గాలి ముట్టి. రాంబాబు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు...

## నకిలీ నెయ్యి కేసులో చిన్నప్పన్నకు బెయిల్



**క్రైం కౌంటర్ న్యూస్ :** అమరావతి, ఫిబ్రవరి 5తిరుమల శ్రీవారి లడ్డూ తయారీకి నకిలీ నెయ్యి సరఫరా చేసిన కేసులో వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ చిన్నప్పన్నకు హైకోర్టు కఠిన షరతులతో బెయిల్ మంజూరు చేసింది. రూ.లక్ష విలువైన రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. విచారణ కోర్టు వద్ద పాస్‌పోర్టు జమచేయాలని, ఆ కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లడానికి వీల్లేదని స్పష్టం చేసింది. దర్యాప్తు అధికారికి సమాచారం ఇవ్వకుండా రాష్ట్ర సరిహద్దులు దాటి వెళ్లడానికి వీల్లేదంది. దర్యాప్తు అధికారి కోరినప్పుడు హాజరుకావాలని, విచారణకు సహకరించాలని పేర్కొంది. నిందితులు సమాచారం ఇచ్చేందుకు వీలుగా వాట్సప్ నెంబర్ ఇవ్వాలని దర్యాప్తు సంస్థను ఆదేశించింది. 'ప్రత్యక్షంగా, పరోక్షంగా సాక్ష్యాలను తారుమారు చేయడానికి వీల్లేదు. సాక్షులను బెదిరించడం, లోబర్చుకోవడం, ప్రభావితం చేయడానికి వీల్లేదు. విచారణ సమయంలో తప్ప, ఏ సందర్భంలోనూ సాక్షులను, సహచర నిందితులను సంప్రదించకూడదు. బెయిల్‌పై విడుదలైన రెండువారాల్లో వ్యక్తిగతంగా, ఉమ్మడిగా తమకు ఉన్న స్థిర–చరాస్థులు, బ్యాంక్ ఖాతాలు, డిమాట్ అకౌంట్, వ్యాపార ప్రయోజనాలకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ ట్రయల్ కోర్టులో అఫిడవిట్ దాఖలు చేయాలి. విచారణ ముగిసేవరకు కేసుకు సంబంధించిన వివరాలను ప్రింట్, ఎలక్ష?ట్రనిక్, సోషల్ మీడియాలో వెల్లడించడానికి, ప్రచురించడానికి వీల్లేదు. నిందితులు వెల్లడించిన, ప్రాసిక్యూషన్ గుర్తించిన ఆస్తులను ట్రయల్ కోర్టు ముందస్తు అనుమతి లేకుండా విక్రయించడం, తనఖా పెట్టడం, వాటిపై థర్డ్‌పార్టీకి ఎటువంటి హక్కులు కల్పించడానికి వీల్లేదు. దర్యాప్తు సంస్థకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా నేరంతో సంబంధం ఉన్న కంపెనీలు, సంస్థలు, బ్యాంక్ ఖాతాలను నిందితులు నిర్వహించడానికి వీల్లేదు. దర్యాప్తు అధికారికి ఫోన్‌నెంబర్ అందజేయాలి. ఫోన్‌లో అందుబాటులో ఉండాలి. ఫోన్ నెంబర్ మారిస్తే వెంటనే దర్యాప్తు అధికారికి తెలియపర్చాలి. కోర్టు తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు ప్రతి శనివారం ఉదయం 10నుంచి సాయంత్రం 5 మధ్య దర్యాప్తు అధికారి ముందు హాజరుకావాలి' అని కోర్టు స్పష్టం చేసింది. నిందితుడు షరతులను ఉల్లంఘించినట్లైతే బెయిల్ రద్దు కోసం కోర్టును ఆశ్రయించేందుకు ప్రాసిక్యూషన్‌కు స్వేచ్ఛనిచ్చింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఉత్తర్వులు ఇచ్చారు. తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ చిన్నప్పన్న దాఖలు చేసిన పిటిషన్‌పై ఇటీవల వాదనలు ముగియడంతో తీర్పు రిజర్వ్ చేసిన న్యాయమూర్తి గురువారం నిర్ణయాన్ని వెల్లడించారు. 'దర్యాప్తు కీలక దశలో ఉందనే కారణంతో గతంలో ఓ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించాం. ఆ తర్వాత దర్యాప్తు పూర్తి అయ్యి, చార్జ్‌షీట్ దాఖలు చేశారు. పిటిషనర్‌ను మరింత కాలం కస్టడీలో ఉంచి విచారించాల్సిన అవసరం లేదని భావిస్తున్నాం. పిటిషనర్‌పై మోపిన ఆరోపణల తీవ్రత, సాక్షులనుప్రభావితం చేస్తారన్న ప్రాసిక్యూషన్ ఆందోళనను పరిగణనలోకి తీసుకొని కఠిన షరతులతో బెయిల్ మంజూరు చేస్తున్నాం' అని పేర్కొన్నారు.

## మంత్రి లోకేష్‌తో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,**ఢిల్లీ పర్యటనలో భాగంగాఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి తేనేటి విందు కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసన సభ్యులతో కలిసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## బాధ్యతలను చేపట్టిన ఎస్ఐ రాంబాబు




**లింగసముద్రం క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**ఎస్సైగా జి. రాంబాబు బాధ్యతలను గురువారం చేపట్టారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఆయనకు స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు. వినుకొండ ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి రావడం జరిగింది. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న నారాయణ సెలవు పై వెళ్లారు.

## సింగరాయకొండ బస్టాండ్ కు మహర్దశ





**క్రైం కౌంటర్ ప్రతినిధి ఒంగోలు,** స్థానిక ఆర్టీసీ బస్టాండ్ అవరణంలో ఉన్న చిల్ల చెట్లు ను తొలగింపుకు శ్రీకారం చుట్టారు. బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతామని చెప్పారు. ప్రయాణీకులు రాకపోకలను చేసే సమయములో జాగ్రత్తగా ఉండాలని కందుకూరు ఆర్ టీసీ మేనేజర్ రాపూరి శ్రీనివాసరావు అన్నారు. సింగరాయకొండ బస్టాండ్ స్టాల్స్ ను గురువారంఆయన పరిశీలించారు. ప్లాట్ పాశీలపై దుకాణాల నిర్వాహకులు తమ వస్తువులను అడ్డం పెట్టకుండా ఉండాలని చెప్పారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలను సిబ్బంది వల్ల ఏమైనా సమస్యలను ఉన్నాయో అని అడిగి తెలుసుకున్నారు.

# పొగాకు తోటలు, క్యూరింగ్ గ్రేడింగ్ ల పరిశీలన




ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,2025-26 పంటకాలానికి పొగాకు బోర్డు ప్రాంతీయ కార్యాలయం ఒంగోలు కందుకూరు -1 పొగాకు బోర్డు వేలం కేంద్రం ఆధ్వర్యంలో పొగాకు కంపెనీల ప్రతినిధులతో కలిసి క్షేత్ర మిత్ర బృందంగా ఏర్పడి కందుకూరు-× పొగాకు బోర్డు వేలం కేంద్రం పరిధిలోని గ్రామాలలో పర్యటించి పొగాకు రైతులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను తెలుసుకొని తగు సలహాలు సూచనలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముందుగా బోర్డు అధికారులు కంపెనీ ప్రతినిధులు పొన్నలూరు మండలంచెరువుకుంపాలెం, తిమ్మపాలెం, మాలపాడు గ్రామాల రైతులతో కలిసి పొగాకు తోటలును, బ్యారెనులు, క్యూరింగులు గ్రేడింగులనుపరిశీలించారు

ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణాధికారి పొగాకు రైతులకు పొగాకు సాగులో తీసుకోవలసిన ఉత్తమ యాజమాన్య పద్ధతులను వివరించారు. పక్వానికి వచ్చిన ఆకులు మాత్రమే రెలుపులు చెయ్యాలి. ఇంకా క్యూరింగ్ చేయనప్పుడు తగిన సంఖ్యలో మాత్రమే పొగాకు కర్రలను బ్యారెన్ లో ఎక్కించవలెనని, బ్యారెన్ లు అగ్ని ప్రమాదాలు జరగకుండా గొట్టములపై ఇనుప జల్లడలను ఏర్పాటు చేసికొనవలెనని, క్యూరింగ్ వారిగా మండేలు వేసుకొన వలెనని, మండేలను నాణ్యత దెబ్బతిన్న కుండ తిరగ వేసుకొనవలెనని, క్యూరింగ్ చేయనప్పుడు బ్యారన్ లో క్యూరోమీటర్ అమర్చుట ద్వారా ఉష్ణోగ్రతలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పొగాకు రంగు కాపాడుకోవచ్చునని తెలిపారు. బ్యారన్ లో క్యూరింగ్ చేసేటప్పుడు అగ్ని ప్రమాదం జరిగితే ఆలస్యం కాకుండా పొగాకు బోర్డుకు తెలియజేస్తే మేము ఇన్సూరెన్స్ వాళ్లకు తెలియపరుస్తాము టార్పాలిన్ పట్టలను వాడుట ద్వారా క్షేత్రస్థాయిలో పొగాకేతర అన్యపదార్థాలను కలవకుండా నివారించవచ్చునని తెలిపారు.


పొగాకు రైతులు మంచిగా గ్రేడింగ్ చేసేటప్పుడు అన్య పదార్థాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ సంవత్సరం పొగాకు తోటలలో పొగాకు మల్లె ఉందని దానిని పూత వచ్చి విత్తనం ఏర్పడక ముందునే పీకి కాల్చి వేయడం ద్వారా పొగాకుమల్లె ను నివారించవచ్చునని తెలిపారు.

వరుసుగా జనుము, నువ్వులు మొదలైన పంటలు వేయటం ద్వారా పొగాకు మల్లెను నివారించవచ్చునని తెలిపారు. ఈ సంవత్సరం వాతావరణం అనుకుకూలించడం వలన పొగాకు తోటల్లో పేను బంక వలన రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కోల్డ్ స్టోరేజ్ లో నిల్వ చేయించుకునే వాళ్ళు బోర్డు దగ్గరికి వచ్చి బోర్డు క్షేత్ర సహాయాధికారి లేదా బోర్డు క్షేత్రాధికారికి తెలియపరచి అనుమతి తీసుకోవలేను. ఈ కార్యక్రమంలోచెరువుకుంపాలెం, తిమ్మపాలెం మాలపాడు గ్రామాలలో పొగాకు పొలాలు క్యూరింగ్, గ్రేడింగ్ లు పరిశీలించి తగు సూచనలను జాగ్రత్త లు తీసుకోవాల్సిందిగా రైతులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్. రామా రావు - ప్రాంతీయ అధికారి , ఒంగోలు. వి. శివకుమార్ - వేలం నిర్వహణ అధికారి ఉన్నం. శ్రీనివాసులు - జి.పి.ఐ మేనేజర్. ఎం. వెంకట రావు - ఐటీసీ మేనేజర్.. ఎ. రామాంజనేయులు మేనేజర్, పోలిశెట్టి, పొగాకు బోర్డు సిబ్బంది మరియు చెరువుకుంపాలెం, తిమ్మపాలెం, మాలపాడు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకు నీరందించవచ్చు

**మే 15 నాటికే నారుమళ్లకు నీళ్లందిస్తాం**
**వర్షం నీటిని సంరక్షించుకుని రబీకి వాడతాం**
**కరువు రహిత రాష్ట్రంగా మారుస్తాం**
**'పుష్కరాలకు' ముందే పోలవరం తొలిదశ**
**2027 మార్చికి ఎడమ కాలువ పూర్తి చేస్తాం**
**అనకాపల్లికి గోదావరి జలాలు అందిస్తాం**
**సీమ ఎత్తిపోతలపై స్టేను జగన్ ఎందుకు ఎత్తివేయించలేదు?**
**చేతకానివాళ్లు ఇప్పుడు ఎంతో చేశామని మాట్లాడుతున్నారు!**
**నీరు-ప్రగతి-జలహారతి కార్యక్రమంలోముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజం**



క్రైం కౌంటర్ న్యూస్ : అమరావతి, ఫిబ్రవరి 5నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకూ సాగునీరందించడమే భూమాతకు మనమిచ్చే జలహారతి అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని సాగునీటి ప్రదేశ్‌గా, కరువు రహిత రాష్ట్రంగా మారుస్తామని ప్రకటించారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం తొలిదశను పూర్తి చేస్తామన్నారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువను వచ్చే మార్చి నాటికి పూర్తి చేసి అనకాపల్లికి నీరందిస్తామని వెల్లడించారు. పోలవరం-నల్లమలసాగర్ అనుసంధానం చేస్తామన్నారు. ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులకు గోదారి జలాలు తరలిస్తామన్నారు. తుఫాను బారిన పడి రైతులు నష్టపోకుండా, ఈ ఏడాది నుంచి ఖరీఫ్ పంట ప్రణాళికలు మారుస్తున్నామని తెలిపారు. అమరావతి పరేడ్ గ్రౌండ్స్‌లో గురువారం నిర్వహించిన నీరు-ప్రగతి-జల హారతి సాగునీటి వినియోగ సంఘాల భాగస్వామ్య కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ ఈ ఏడాది మే 15వ తేదీనాటికి వరి నారుమళ్లకు నీరందిస్తామని .. వర్షాకాలంలో కురిసిన వాన నీటిని సంరక్షించుకుని రబీ పంటకు వాడుకోవాలని రైతాంగానికి సూచించారు. ఈ ఏడాది మే ఒకటో తేదీ నుంచి నీటి సంవత్సరంగా లెక్కిస్తామన్నారు. వరి పంటను తగ్గించుకుని, పండ్లతోటల పెంపకానికి వెళ్లాలని రైతులకు సూచించారు. దీనివల్ల రైతులకు ఖర్చులు తగ్గుతాయన్నారు. యూరియా వాడకాన్ని తగ్గించాలని సూచించారు.

జగన్ హయాంలోనే సీమ ఎత్తిపోతలపై స్టే..

2020లో సీఎంగా జగన్ బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలోనే రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులపై నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్(ఎన్జీటీ) స్టే ఇచ్చిందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆ స్టేను ఎత్తివేయించే ప్రయత్నం జగన్ చేయలేదెందుకని నిలదీశారు. ఆ పథకాన్ని ఇప్పుడు ఆపేశామంటూ జగన్ ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ చేతకాక చేయలేని పనులను చేసేసినట్లుగా మాట్లాడుతున్నారని, చేతకానివాళ్లే ఇలా మాట్లాడతారని విమర్శించారు. ఒక నిర్ధిష్ట లక్ష్యంతో రాయలసీమలో ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని చెప్పారు. హంద్రీనీవా ప్రాజెక్టు కాలువను విస్తరించి కుప్పం దాకా నీటిని తరలించామన్నారు. గాలేరు-నగరి సుజల స్రవంతి పనులను కూడా యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రం ఒకప్పుడు రైతుల ఆత్మహత్యలకు కేంద్రంగా ఉండేదని, ఇప్పుడు రైతాంగానికి సానుకూల ప్రదేశ్‌గా మార్చేశామని తెలిపారు. నీటి భద్రత అందరికీ కావాలని, కానీ ఎవరూ ఆచరించరని చురకలంటించారు. తెలంగాణ కాళేశ్వరం కట్టుకుంటే ఏపీ అడ్డు చెప్పలేదన్నారు. గోదావరి జలాలు ప్రతియేటా రెండు వేల టీఎంసీలకుపైగా సముద్రంలో వృథాగా కలుస్తున్నాయని.. ఇందులో 200 టీఎంసీలను పోలవరం-నల్లమల సాగర్‌కు మళ్లిస్తే రాష్ట్రంలో కరువేలేకుండా చేయవచ్చన్నారు. నీటి విలువ తెలిసిన వ్యక్తినని, భూగర్భ జలాలను పెంచుతూ భూమినే రిజర్వాయరుగా మలచాలన్నదే తాపత్రయమని తెలిపారు.

హార్టీకల్చర్ హబ్‌గా మార్చేందుకు కృషి..

అనంతపురం జిల్లాలో చేపడుతున్న జల సంరక్షణ విధానాలను ప్రధాని మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రస్తావించడాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. అనంతపురాన్ని పండ్లతోటల వనంగా మార్చిన ఘనత ఎన్డీయేదే అన్నారు. రాష్ట్రాన్ని హార్టీకల్చర్ హబ్‌గా మలచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి ఎకరాకూ నీరిచ్చేలా నీటి సంఘాల ప్రతినిధులు యత్నించాలని.. పరిగెత్తే నీటిని నిలపాలని, భూమినే జలాశయంగా మార్చే ప్రణాళికఅమలు చేయాలని కోరారు.

పోలవరంపైనా జగన్ విధ్వంసం..

పోలవరం ప్రాజెక్టునూ జగన్ విధ్వంసానికి గురిచేశాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.440 కోట్లతో నిర్మించిన డయాఫ్రమ్ వాల్‌ను నిర్లక్ష్యంతో ధ్వంసం చేశాడన్నారు. సమాంతర డయాఫ్రమ్ వాల్ నిర్మించేందుకు రూ.1000 కోట్లను అదనంగా ఖర్చు చేయాల్సి రావడంతోపాటు సమయమూ వృధా అయిందని చెప్పారు. కృష్ణా డెల్టాకు పట్టిసీమ ద్వారా నీరివ్వడం వల్ల రూ.50 వేల కోట్ల జీఎ?సడీపీ వ్యవసాయోత్పత్తి ద్వారా వచ్చిందన్నారు. కరువును తరిమికొట్టేలా కార్యాచరణ చేపడుతున్నామని, 2014-19 కాలంలో జలవనరుల ప్రాజెక్టులకు రూ.68 వేల కోట్లు ఖర్చుచేశామని, వాటి ఫలితాలే ఇప్పుడు కనిపిస్తున్నాయని వెల్లడించారు.

సంఘాల పనులపై జీఎస్టీ రద్దు చేయుస్తాం..

జల వనరుల శాఖ చేపట్టే కాలువల అభివృద్ధి, నీటి సంరక్షణ, వారబందీ, నీటి యాజమాన్య సంరక్షణ విధానాలు, నీటి పన్నుల వసూలు తదితర పనులన్నీ సాగునీటి వినియోగదారుల సంఘాలతోనే చేయిస్తామని చంద్రబాబు వెల్లడించారు. సంఘాల ద్వారా చేసే పనులపై జీఎస్టీని రద్దు చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, దుర్గేశ్, అచ్చెన్నాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల హర్షం..

సాగునీటి రంగంలో చేపట్టే పనుల్లో వినియోగదారుల సంఘాలను భాగస్వాములను చేస్తామని, జీఎస్టీని రద్దు చేయిస్తామని చంద్రబాబు చేసిన ప్రకటనపై రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల వెంటకగోపాల కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు.

సాగునీటి సంఘాల సమావేశంలో సీఎం కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. వేదిక మీదకు వచ్చిన వెంటనే ర్యాంపు మీదుగా నడిచి వెళ్తూ సంఘాల ప్రతినిధులు, సామాన్యులు ఇచ్చిన అర్జీలను మంత్రులతో కలిసి సీఎం స్వీకరించారు. ర్యాంపుపై అటూ ఇటూ నడుస్తూనే దాదాపు రెండున్నర గంటల సేపు ప్రసంగాన్ని కొనసాగించారు. మధ్యలో సాగునీటి సంఘాల ప్రతినిధులు వేస్తున్న ప్రశ్నలకు సమాధానాలు చెబుతూనే ఉల్లాసంగా మాట్లాడారు.

# అన్యమతస్థుల ప్రాబల్యం పెంచే కుట్ర

**అందులో భాగమే తిరుమల లడ్డూ కల్తీ**
**వైసీపీది కల్తీ మనస్తత్వం.. కల్తీ పాలన**
**దేవాలయ వ్యవస్థ అంటే వారికి లెక్కలేదు**
**మహాపచారం చేసి క్లీన్ చిట్ ఇచ్చుకోవడం వారికే చెల్లు: బీజేపీ నేత మాధవ్**



క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 05 రాష్ట్రంలో అన్యమతస్థుల ప్రాబల్యం పెంచే కుట్రలో భాగంగానే తిరుమల లడ్డూని కల్తీ నెయ్యితో తయారు చేయడమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీది కల్తీ మనస్తత్వమని, వారి పాలన అంతా కల్తీ అన్నారు. హిందూ దేవాలయ వ్యవస్థ అంటే వైసీపీ వారికి లెక్క లేదని, దాని పర్యవసానమే వారి హయాంలో ఆలయాలపై జరిగిన దాడులు, తిరుమలలో లడ్డూ కల్తీ అని పేర్కొన్నారు. తప్పు చేసి తమకు తామే క్లీన్ చిట్ ఇచ్చుకోవడం వైసీపీ వారికే చెల్లుతుందని ఎద్దేవా చేశారు. 'తప్పు చేసి క్షమాపణ చెప్పాల్సిన వారే నిస్సిగ్గుగా మమ్మల్ని క్షమాపణ చెప్పాలంటున్నారు. మేమెందుకు క్షమాపణ చెప్పాలి..? మీ కల్తీ బాగోతాన్ని బయట పెట్టినందుకా.. మీలా తిరుమలలో అన్యమతస్థులను చైర్మన్లుగా, ఉద్యోగులుగా నియమించనందుకా..? తిరుమలతోపాటు అన్ని ఆలయాల పవిత్రతను కాపాడుతున్నందుకా..? దేనికి క్షమాపణ చెప్పాలి? బీజేపీ కేవలం హిందూమతానికే ప్రతినిధి కాదు. భారతీయులందరికీ ప్రాతినిధ్యం వహిస్తోంది. మతాలకతీతంగా ప్రజల మతవిశ్వాసాలను కాపాడేందుకు కూటమి తరఫున కలిసికట్టుగా పోరాడతాం' అని స్పష్టంచేశారు.

కల్తీ.. తెలిసి చేసిన నేరం: పయ్యావుల కేశవ్

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం గత పాలకులకు తెలిసి జరిగిన నేరమని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. తిరుమలకు సరఫరా అవుతున్న నెయ్యిలో కల్తీ జరుగుతోందని 2022లో సీఎ?ఫటీఆర్ఐ స్పష్టంగా ఇచ్చిన నివేదికను నాటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తొక్కిపెట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 2024లో ఎన్‌డీడీబీ కూడా తిరుమల నెయ్యి కల్తీ జరిగిందని స్పష్టంగా పేర్కొందన్నారు. ఆ నివేదికలో పంది కొవ్వు, గొడ్డు కొవ్వు కలిసిందని స్పష్టంగా చెప్పారని.. దాని ఆధారంగానే సీఎం మాట్లాడారని తెలిపారు. 'తప్పు జరిగిందని తెలిసీ ప్రజలకు చెప్పకపోతే అది కూడా నేరమే. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పక్కా పథకం ప్రకారం నెయ్యి కల్తీకి తెరదీసింది. ముందుగా నిబంధనలు సడలించారు. తర్వాత తమకు అనుకూలమైన సంస్థలతో బేరాలు మాట్లాడుకుని అర్హత లేకున్నా.. ఫేక్ డాక్యుమెంట్లు పెట్టినా పట్టించుకోకుండా వారికే నెయ్యి సరఫరా బాధ్యత అప్పగించారు. కల్తీ లడ్డు వ్యవహారంలో దోషులుగా ఉన్న ఇద్దరు వ్యక్తులు ఎన్డీఆర్ఐలో పనిచేస్తున్నారు. ఈ ఇద్దరే తిరుమలకు సరఫరా అయ్యే నెయ్యి నాణ్యతను పరీక్షించే కమిటీలో కూడా ఉన్నారు. ఆ కారణంగానే సీబీఐ ఎన్డీఆర్ఐకు నెయ్యి శాంపిల్స్‌ను పంపితే అరకొరగా నివేదిక ఇచ్చింది. అయితే తామిచ్చిన రిపోర్టు అంతిమం కాదని.. తమకు జంతుకొవ్వును నిర్ధారించే సామర్థ్యం లేదని కూడా పేర్కొంది. అయినా ఆ నివేదికనే తీసుకుని వైసీపీ వారు తమకు క్లీన్ చిట్ వచ్చిందంటూ ప్రచారం చేసుకుంటున్నారు. జంతు కొవ్వు కలవలేదని సీబీఐ తన నివేదికలో ఎక్కడా పేర్కొనలేదు' అని తేల్చిచెప్పారు.

# కొవ్వు కలవలేదని సిట్ చెప్పింది

**అయినా చంద్రబాబు దుష్ప్రచారం: వైవీ సుబ్బారెడ్డి**



క్రైం కౌంటర్ న్యూస్ :న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలవలేదని సిట్ చెప్పినా చంద్రబాబు అసత్య ప్రచారమే చేస్తున్నారని వైసీపీ ఎంపీ, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. టీటీడీలో తాము ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదన్నారు. దీనిపై స్వామి వారి ముందు ప్రమాణం చేయడంతో పాటు, సత్యశోధన పరీక్షకూ సిద్ధమేనని సవాల్ చేశారు. గురువారం ఢిల్లీలో వైసీపీ ఎంపీలు మిథున్ రెడ్డి, గొల్ల బాబూరావు, గురుమూర్తిలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై తప్పుడు ప్రచారంతో సీఎం చంద్రబాబు కోట్లాది మంది హిందూ భక్తుల మనోభావాలను దెబ్బ తీశారన్నారు. ఎన్‌డీడీబీ రిపోర్టు సహా సీబీఐ కూడా నెయ్యిలో జంతు కొవ్వులు లేవని నివేదికిచ్చినా.. దీనిపై విచారణకు మరో కమిటీ ఏర్పాటు చేయడం రాజకీయ కుట్రేనని ఆరోపించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత నెయ్యి నాణ్యతా పరీక్ష నిర్వహించిన నాలుగు ట్యాంకర్లలో జంతుకొవ్వు ఉందా? లేదా?, ఒకవేళ ఉంటే దాన్ని లడ్డూ ప్రసాదం తయారీలో వాడారా? లేదా? అన్నదానిపై సమగ్రంగా దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బ తీయొద్దని సుప్రీంకోర్టు చెప్పినా కూడా కూటమి ప్రభుత్వ పెద్దలు, మంత్రులు గత పది రోజులుగా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# సినిమా



## కృష్ణ గారు లేకపోతే ఇండస్ట్రీలో అదే ఆఖరి రోజు..

సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ తన సినీ ప్రస్థానాన్ని, ముఖ్యంగా సూపర్ స్టార్ కృష్ణ, శివాజీ గణేశన్‌లతో తనకు గల అనుబంధాన్ని పరుచూరి పలుకులు కార్యక్రమంలో గతంలో వివరించారు. 1981 అక్టోబర్‌లో అధ్యాపక ఉద్యోగాన్ని విడిచిపెట్టి సినిమా అవకాశాల కోసం మద్రాసు బయలుదేరిన రోజుల నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. అప్పట్లో నెలకు కేవలం పదుకొండు వందల రూపాయల జీతం పొందే గోపాలకృష్ణకు, మద్రాసు వెళ్లే నిర్ణయం ఒక సవాలుగా మారింది. తన భార్య, ముగ్గురు పిల్లల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ, మద్రాసులో అవకాశం రాకపోతే కుటుంబం ఎలా బ్రతకాలనే ప్రశ్న ఆయన మదిని తొలిచివేస్తున్న సమయం అది. దీనికి సమాధానంగా, అక్టోబరు 21న సెలవు తీసుకున్న పరుచూరి, నవంబర్ 1న బయలుదేరి, నవంబర్ 30లోగా నెల ఖర్చులకు పోగా, పదుకొండు వందల రూపాయలు సంపాదించి తెస్తానని, లేకపోతే తిరిగి వచ్చి ఉద్యోగంలో కొనసాగుతానని సవాలు చేశారు. మద్రాసు వెళ్ళేటప్పుడు రైల్వే స్టేషన్‌లో వెయిట్ మిషన్ నుంచి వచ్చిన ఒక కార్డు, "నీది ఒక విచిత్రమైన జీవితం. ఒక ద్వారం మూసుకుంటే ఇంకో ద్వారం నీకు తెరుచుకుంటుంది" అని చెప్పింది. ఇది ఆయనకు విశ్వాసాన్ని కలిగించింది. మద్రాసులో మొదట రాఘవేంద్రరావు గారికి కథ చెప్పినా.. ఆయనకు నచ్చలేదు. అలా రోజులు గడిచిపోతుండగా, పద్నాలుగో రోజున అడవి సింహాలు చిత్ర దర్శకుడు అడిశిమిల్లి శేషారావు పరుచూరిని పిలిచి ఒక పరీక్ష పెట్టారు. నివురుగప్పిన నిప్పు చిత్ర క్లైమాక్స్ రాయమని కోరారు. అప్పటివరకు రాసిన వెర్షన్స్.. కృష్ణకు నచ్చినా శివాజీ గణేశన్‌కు నచ్చట్లా.. శివాజీకి నచ్చితో.. కృష్ణ గారికి నచ్చడం లేదని వివరించారు. శేషారావు సూచన మేరకు పరుచూరి గోపాలకృష్ణ 14-16 పేజీల క్లైమాక్స్‌ను రాశారు. దర్శకత్వ శాఖలో పనిచేసే కే. మురళీ మోహన్‌రావు ఆ క్లైమాక్స్‌ను మెచ్చుకున్నారు. ఆ తర్వాత కో డైరెక్టర్ బాపయ్య కూడా ఆ క్లైమాక్స్ వెర్షన్‌కు ముగ్ధుడయ్యారు. అనంతరం శివాజీ గణేశన్ వద్దకు తీసుకెళ్లగా, ఆయన కళ్లు మూసుకుని విన్నారు. చదవడం పూర్తవగానే, "నువ్వు ఎన్టీ రామారావు ఫ్యాన్‌వా?" అని ప్రశ్నించి, రామారావు గారు పలికినట్లే డైలాగ్స్ పలుకుతున్నాడు అని మెచ్చుకున్నారు. శివాజీ గణేశన్ కూడా ఓకే చెప్పడంతో, సూపర్ స్టార్ కృష్ణకు వినిపించారు. కృష్ణ కూడా క్లైమాక్స్‌ను అంగీకరించారు. ఈ నిర్ణయం పరుచూరి గోపాలకృష్ణ సినీ జీవితానికి ఒక పునాదిగా నిలిచింది. ఈ విజయం తర్వాత, అడిశిమిల్లి శేషారావు ఆయనకు ఎంత కావాలని అడగగా, పరుచూరి కృతజ్ఞతతో డబ్బు వద్దన్నారు.

ఆ తర్వాత అగ్నిజ్వాల సినిమా స్క్రిప్ట్ రాసే అవకాశం వచ్చింది. ఆ సినిమాకు గోపాలకృష్ణ పదిహేను వేల రూపాయలు డిమాండ్ చేయగా.. ఐదు వేల రూపాయల అడ్వాన్స్ అందుకున్నారు. అదే రాత్రి, పి.సి.రెడ్డి బంగారు భూమి చిత్రంలోని పదుకొండు సీన్లు రాసే అవకాశం వచ్చి, మరో వెయ్యి నూటపదహారు రూపాయలు సంపాదించారు. మహారథి గారి అబ్బాయి చిట్టి ద్వారా మరో సినిమాకు ఐదు వేల రూపాయల అడ్వాన్స్ కూడా వచ్చింది. కేవలం ఏడు రోజుల్లోనే, గోపాలకృష్ణ పదుకొండు వేల రూపాయలకు పైగా సంపాదించి, నవంబర్ 30వ తేదీ రాత్రి ఇంటికి తిరిగి వెళ్లారు. పదుకొండు వందల రూపాయలు సంపాదించి రమ్మన్న తన భార్యకు, పది నెలల జీతానికి సమానమైన డబ్బుతో తిరిగి వచ్చి తన సవాలులో గెలిచానని నిరూపించారు.





## షుగర్ ఉన్నవారు స్వీట్ కార్న్ తింటే ఏమవుతుంది?

ఆహారపు అలవాట్లలో చిన్న మార్పులు కూడా షుగర్ పేషెంట్లకు రక్తంలో చక్కెర స్థాయిలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ఈ క్రమంలోనే చాలా మందికి వచ్చే సందేహం.. స్వీట్ కార్న్ తినవచ్చా? నిజానికి చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఇష్టపడే ఈ స్నాక్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అయితే ఇది తింటే షుగర్ పేషెంట్లకు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుందా..? అనే ప్రశ్న చాలా మందిని వేధిస్తుంటుంది. స్వీట్ కార్న్‌లోని పోషక విలువలు, అది డయాబెటిస్‌పై చూపే ప్రభావాల గురించి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

డయాబెటిస్‌పై స్వీట్ కార్న్ ప్రభావం

తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ : స్వీట్ కార్న్ స్కోరు 52-55 మధ్య ఉంటుంది. ఇది తక్కువ నుండి మితమైన కేటగిరీ కిందకు వస్తుంది. అంటే ఇతర పిండి పదార్థాల ఆహారాలతో పోలిస్తే, ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ఒక్కసారిగా పెంచదు.

డైటరీ ఫైబర్: ఇందులో పీచు పదార్థం ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణక్రియ నెమ్మదిగా సాగుతుంది. ఫలితంగా చక్కెర శోషణ నిదానంగా జరిగి ఇన్సులిన్ స్పైక్స్ రాకుండా ఉంటాయి.అద్భుతమైన యాంటీఆక్సిడెంట్స్: ఇందులో ఉండే లుటీన్, జియాక్సంతిన్ కంటి చూపును మెరుగుపరుస్తాయి. మధుమేహం వల్ల వచ్చే కంటి సమస్యల నుంచి రక్షణ కల్పిస్తాయి.ముఖ్యమైన పోషకాలు: విటమిన్ లతో పాటు మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు గుండె ఆరోగ్యానికి, ఇన్సులిన్ సెన్సిటివిటీకి తోడ్పడతాయి.

ప్రతికూల అంశాలుఅధిక కార్బోహైడ్రేట్లు: స్వీట్ కార్న్‌లో పిండి పదార్థాలు సహజంగానే ఎక్కువగా ఉంటాయి. కాబట్టి మోతాదు మించితే రక్తంలో చక్కెర పెరగడం ఖాయం. ప్రాసెస్ చేసిన ఉత్పత్తులు: డబ్బాలో నిల్వ చేసిన లేదా స్వీటెనర్లు కలిపిన స్వీట్ కార్న్ ఉత్పత్తులు మధుమేహులకు అత్యంత ప్రమాదకరం. వీటిలో సోడియం, షుగర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది.



## ఉదయాన్నే ఒక్క గ్లాసు తాగండి చాలు..

మన వంటింట్లో ప్రతిరోజు వాడే దినుసులలో మెంతులు ఒకటి.. కేవలం వంటకు రుచిని ఇవ్వడమే కాదు, మెంతులు అద్భుతమైన ఔషధ గుణాలతో నిండి ఉన్నాయని చాలామందికి తెలియదు. ఆరోగ్యానికి, ముఖ్యంగా మహిళల ఆరోగ్యానికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. నిత్యం వీటిని సరైన పద్ధతిలో తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే.. ఉదయాన్నే పరగడుపున మెంతుల నీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని డైటీషియన్లు చెబుతున్నారు. మెంతుల నీరు.. ఫైబర్, ఐరన్, మెగ్నీషియం, ప్రోటీన్, పొటాషియం వంటి ముఖ్యమైన పోషకాలతో కూడిన శక్తివంతమైన పానీయం. రాత్రి నానబెట్టిన మెంతుల నీటిని ఉదయం పరగడుపున తాగడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది.. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.. బరువు తగ్గుదలకు సహాయపడుతుందని డైటీషియన్లు చెబుతున్నారు.

మెంతులు, మెంతుల నీటి వల్ల కలిగే లాభాలు..

మెంతులు, మెంతుల నీరు బాలింతలలో తల్లిపాలు పెంచడానికి ఎంతగానో సహాయపడతాయి. మెంతికూరను ఆహారంలో చేర్చడం లేదా మెంతులతో చేసిన దోసెలు, ఇడ్లీలు తీసుకోవడం ద్వారా పాల ఉత్పత్తి పెరుగుతుంది.

గర్భధారణ సమయంలో, ప్రసవాన్ని సులభతరం చేయడానికి, గర్భాశయ సంబంధ సమస్యలను తగ్గించడానికి మెంతులు ఉపయోగపడతాయి. ప్రసవం తర్వాత పేగుల కదలికను మెరుగుపరచి, నడుము నొప్పి వంటి సమస్యలను నివారిస్తాయి.

అధిక కొలెస్ట్రాల్‌తో బాధపడేవారు రోజుకు 10-20 గ్రాముల మెంతులను నీటిలో లేదా మజ్జిగలో కలిపి తీసుకుంటే కొవ్వు కరిగి బరువు తగ్గుతారు.

మధుమేహం నియంత్రణకు మెంతులు, మెంతుల నీరు అద్భుత ఔషధం. ప్రతిరోజూ ఒక టీస్పూన్ మెంతి పొడిని మూడు సార్లు తీసుకోవడం లేదా నానబెట్టిన మెంతులను నీటితో పాటు సేవించడం వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది.

మలబద్ధకం సమస్య ఉన్నవారు 2-3 చెంచాల నానబెట్టిన మెంతులను తింటే విరేచనం సాఫీగా అవుతుంది.

జ్వరం, గొంతునొప్పి తగ్గించడానికి మెంతులు, తేనె, నిమ్మరసం కలిపిన కషాయం ఉపశమనం ఇస్తుంది.

మెంతులను ఇలా తీసుకోండి..

ఈ విధంగా మెంతులు మనకు తెలియని ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వాటిని సరైన రీతిలో ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా అనేక సమస్యల నుండి విముక్తి పొందవచ్చు. ఆరోగ్యకరమైన జీవనం కోసం మెంతులను మీ దినచర్యలో చేర్చుకోవాలని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.. ముందుగా రాత్రి పూట మెంతులను నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగడంతోపాటు.. తినవచ్చు.. లేదా మెంతుల పొడిని నీటిలో మరిగించి తీసుకోవచ్చు.. లేకపోతే.. మెంతికూరను మీ ఆహారంలో జోడించుకోండి.. అయితే.. ఏమైనా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటే వీటిని ఉపయోగించే ముందు ఆరోగ్య నిపుణులను సంప్రదించడం మంచిది.

## వడోదరలో ఆర్‌సీబీ విశ్వరూపం.

వడోదర వేదికగా జరిగిన మహిళల ప్రీమియర్ లీగ్ 2026 ఫైనల్ మ్యాచ్ అభిమానులకు అసలైన మజాను అందించింది. భారీ స్కోర్లు నమోదైన ఈ ఉత్కంఠ పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సంచలన విజయం సాధించి, వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా అవతరించింది. ఢిల్లీ క్యాపిటల్స్ నిర్దేశించిన 204 పరుగుల భారీ లక్ష్యాన్ని మంధాన సేన ఇంకా 3 బంతులు మిగిలి ఉండగానే ఛేదించి చరిత్ర సృష్టించింది. ఆఖరి నిమిషం వరకు విజయం ఇరుపక్షాల మధ్య దోబూచులాడినా, బెంగళూరు బ్యాటర్ల ధైర్యం ముందు ఢిల్లీ బౌలర్లు తలవంచక తప్పలేదు.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించింది. ఓపెనర్లు లిజెల్ లీ (37), షెఫాలీ వర్మ (20) మంచి ఆరంభాన్ని ఇవ్వగా, కెప్టెన్ జెమిమా రోడ్రిగ్స్ (57) కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. ఆమెకు తోడుగా లారా వోల్వార్డ్ (44), చివర్లో చినెల్ హెన్రీ (15 బంతుల్లో 35లి) మెరుపులు మెరిపించడంతో ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 203/4 పరుగుల భారీ స్కోరు సాధించింది. డబ్ల్యూపీఎల్ ఫైనల్ చరిత్రలో ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం.

భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌సీబీకి తొమ్మిది పరుగులకే గ్రేస్ హారిస్ వికెట్ కోల్పోయి ఎదురుదెబ్బ తగిలింది. అయితే, కెప్టెన్ స్మృతి మంధాన (87), జార్జియా వోల్ (79) మైదానంలో పూనకం వచ్చినట్లు ఆడారు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 165 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఢిల్లీ బౌలర్లకు చుక్కలు చూపించారు. ముఖ్యంగా మంధాన కేవలం 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది, డబ్ల్యూపీఎల్ ఫైనల్స్ చరిత్రలో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డును తన పేరిట లిఖించుకుంది.

విజయం దిశగా సాగుతున్న ఆర్‌సీబీకి చివరి ఓవర్లలో ఢిల్లీ బౌలర్లు షాక్ ఇచ్చారు. జార్జియా వోల్, రిచా ఘోష్, చివరలో కెప్టెన్ మంధాన 19వ ఓవర్లో అవుట్ కావడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. ఆఖరి ఓవర్లో బెంగళూరు గెలుపుకు 10 పరుగులు అవసరమైన దశలో, ఢిల్లీ బౌలర్లు ఒత్తిడి పెంచారు. అయితే ఆర్‌సీబీ లోయర్ ఆర్డర్ బ్యాటర్లు సంయమనంతో ఆడి ఇంకా 3 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించారు. దీంతో వరుసగా రెండో ఏడాది ఆర్‌సీబీ ఛాంపియన్‌గా నిలవగా, ఢిల్లీకి మళ్ళీ రన్నరప్ నిరాశే మిగిలింది.



## వడోదరలో చెలరేగిన ఢిల్లీ బ్యాటర్లు..

వడోదరలోని బీసీఏ స్టేడియం వేదికగా జరుగుతున్న మహిళల ప్రీమియర్ లీగ్ 2026 ఫైనల్ మ్యాచ్ రసవత్తరంగా సాగుతోంది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిర్ణయం ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటింగ్ ధాటికి తలకిందులైనట్లు కనిపిస్తోంది. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 203 పరుగుల భారీ స్కోరు సాధించి, ఆర్‌సీబీ ముందు 204 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. ముఖ్యంగా లిజెల్ లీ (37) ఆరంభంలోనే సయాలి సత్ఘరే వేసిన ఓవర్‌లో వరుసగా రెండు సిక్సర్లు, ఒక ఫోర్ బాది స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. మరో ఓపెనర్ షెఫాలీ వర్మ (20) తక్కువ స్కోరుకే అవుట్ అయినప్పటికీ, కెప్టెన్ జెమిమా రోడ్రిగ్స్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టింది. జెమిమా కేవలం 32 బంతుల్లో 7 ఫోర్ల సాయంతో 50 పరుగులు పూర్తి చేసి తన క్లాస్ చూపించింది.

జెమిమా అవుట్ అయిన తర్వాత కూడా ఢిల్లీ పరుగుల వేగం తగ్గలేదు. లారా వోల్వార్డ్,షెనెల్లే హెన్రీ ఆర్‌సీబీ బౌలర్లను టార్గెట్ చేస్తూ భారీ షాట్లు ఆడారు. 18 ఓవర్లకే 164 పరుగులు చేసిన ఢిల్లీ, చివరి రెండు ఓవర్లలో మరింత దూకుడు ప్రదర్శించి స్కోరును 200 దాటించింది. లారా వూల్‌వార్ట్ 44 పరుగులు చేయగా, షెనెల్లే హెన్రీ 15 బంతుల్లో అజేయంగా 35 పరుగులు చేసింది. ఆర్‌సీబీ బౌలర్లలో లారెన్ బెల్ 4 ఓవర్లలో కేవలం 19 పరుగులే ఇచ్చి కట్టుదిట్టంగా బౌలింగ్ చేసినప్పటికీ, మిగిలిన వారు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. అరుంధతి రెడ్డి ఒక వికెట్ తీసినా 40 పరుగులు ఇచ్చింది.

వడోదరలోని కోటంబి స్టేడియం పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలిస్తుంది. ఇక్కడ 160 పరుగుల స్కోరును ఛేజ్ చేయడమే గగనంగా ఉన్న తరుణంలో, ఆర్‌సీబీ ముందు ఏకంగా 204 పరుగుల లక్ష్యం ఉంది. అంటే ప్రతి ఓవర్‌కు 10 పరుగులకు పైగా రేటుతో బ్యాటింగ్ చేయాలి. రెండో ఇన్నింగ్స్‌లో డ్యూ ప్రభావం ఉంటే బ్యాటింగ్‌కు కొంచెం వెసులుబాటు దొరికే అవకాశం ఉందని కెప్టెన్ స్మృతి మంధాన ఆశిస్తోంది. ఇప్పుడు అంతా స్మృతి మంధాన, గ్రేస్ హారిస్ చేతుల్లోనే ఉంది. ఆర్‌సీబీ వరుసగా రెండో టైటిల్ గెలవాలంటే పవర్‌ప్లేలో భారీగా పరుగులు రాబట్టాలి. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో మరిజన్నే కాప్, స్నేహ రాణా, మిన్ను మణిలు ఆర్‌సీబీని అడ్డుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఢిల్లీ వరుసగా మూడు సార్లు ఫైనల్లో ఓడిపోయింది, ఈసారి 203 పరుగుల భారీ స్కోరుతో తమ మొదటి టైటిల్‌ను ముద్దాడాలని పట్టుదలగా ఉంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com